Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 22 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 జూలై 1-15 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

★ దేవుడైన యెహోవా కరుణా వాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు, అత్యంత కృపగలవాడు...

ప్రపంచ చరిత్రలో నేటివరకు శాంతమూర్తులుగా పేరెన్నికగన్న వారు అతి తక్కువగానే కనబడుతున్నారనేది వాస్తవదూరం కాదు. కొందరు తమ బ్రతుకులలో ముందు చెడ్డవారుగా కనబడినను తరువాత కాలంలో శాంతమూర్తులుగా జీవించినట్లు చరిత్రలో చూడగలం. శాంతమూర్తులుగా లోకాన ఎందరు గుర్తింపబడినను వారందరిలోను శాంతమూర్తిగా మన ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేక శైలిగా గుర్తించవచ్చు. ఒక వ్యక్తిని ఎవరైనా శాంతమూర్తిగా గుర్తించాలంటే ఆ వ్యక్తిలో ఎన్నో ప్రత్యేకతలు కనబడాలి. అయినను లోకులచే శాంతమూర్తిగా గుర్తింపబడుట కష్టం. మన ప్రభువైన యేసుక్రీస్తును శాంతమూర్తియని నిరూపించు లేఖనాలను బైబిలునందు చూస్తూ తెలుసుకుందాం. మొదట్లోనే బైబిలు వచనాన్ని చదవారు. ఆ వచనం దేవునికి వర్తిస్తుందంటే ఆస్తికులకు అభ్యంతరం ఉండదు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తుకు కూడా ఆ లేఖనం వర్తిస్తుందని మనం నమ్ముతాం. కాబట్టి ఆయన శాంతమూర్తియని తెలియజేస్తుంటాం. ఆ అంశాలకు సంబంధించిన లేఖనాలను ధ్యానిస్తూ సాగుదాం!

అంతకుముందే మనుష్యులు శాంతమూర్తులుగా ఎప్పుడు గుర్తించబడతారన్నది కాస్త ఎరుగుదాం. అందుకు ఎన్నో విషయాలు ఆలోచించాలి.

ఎవరినైనా ఇంకొకరు కొంత బాధిస్తే భరించగలరు. కొంత విమర్శను తట్టుకోగలరు. కొంత దూషణను సహించగలరు. ఈ విధంగా ప్రవర్తిస్తే సహించేంత శాంతము ఎందరికి ఉంటుంది? ఆలోచించాలి! బాధించుటను, విమర్శించుటను, దూషించుటను అతిగా అనుభవించినను శాంతముగా భరించిన వ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. చరిత్రలో అనేకుల జీవితాలను మనం విశ్లేషిస్తే యేసుక్రీస్తు జీవితం ఎంతో భిన్నంగా కనబడ్తుంది. ఎవరూ అనుభవించనటు వంటివెన్నో శ్రమలు ఆయన బ్రతుకుకాలంలో అనుభవించారు. అయినా ఎవరినీ ఏమీ అనని శాంతవర్తనునిగా బైబిలు నందు ఆయన కనబడతారు. ఎవరైనా పొగడ్తలను ఎక్కువగా ఇష్టపడతారు. ఆ పొగడ్తలు కూడా అతి అయితే ఖండించగలగాలి. అలా ఖండిచలేని మనోదౌర్భల్యం వారిని నలుగురిలో నగుబాటుకు లోనుగావిస్తుంది.

యేసుక్రీస్తు యొద్దకు దయ్యము పట్టిన ఒక మూగవానిని తీసుకొని కొందరు వచ్చారు. ఆయన వానిని బాగు చేశారు. దీన్ని చూసిన ఆనాడు అక్కడున్న జనసమూహములు ఆశ్చర్యపడితే పరిసయ్యుల తెగవారు మాత్రం ఆయనకు వ్యతిరేకులయ్యారు. దయ్యములకు అధిపతియని అందు కారణంగానే 2లో...

## డిజిపీగా దినేష్‌రెడ్డి



రాష్ట్రానికి 32వ డిజిపీగా దినేష్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత మెరుగయ్యేట్లు ప్రార్థిద్దాం. ఇది యేసుక్రీస్తు మనకు నేర్పిన మాదిరి.

బ్రదర్ x డాక్టర్... మీకేది ఇష్టం? 2లో...
మునిగిపోతున్న పేతుర్లే ఎక్కువ! 3లో...
డబ్బుందా.. అయితే మీరే బోధకులు! 5లో...
జయశాలి కాదు భయశాలి : ఓఫీర్ 6లో...
కొబ్బరి నూనెతో బురిడీ?! 7లో...

బిషప్ ఎం.ఎ.పాల్ మరియు క్రైస్ట్ చర్చి బ్రాంచీల విశ్వాసుల ఆధ్వర్యంలో విశాఖ సెంట్రల్ కమిటీ సహకారంతో
**2012 జనవరిలో**
**విమోచన మహోత్సవాలు**
8లో...

**N**orth **E**ast **W**est **S**outh




## వైయస్సార్ కాంగ్రెస్ తొలిప్లీనరీ



ఇడుపులపాయలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన తొలిప్లీనరీని జరుపుకుంది. మొదట వైయస్సార్ సమాధి వద్ద ప్రార్థనలతో ప్రారంభించబడింది. పాస్టర్లు, ముస్లిం సోదరులు అనేకులు పాల్గొని దివంగతనేత వైయస్సార్‌కు నివాళులర్పించారు. ఈ ప్లీనరీలో తండ్రిని మరపించే విధంగానున్న పథకాలను వైయస్ జగన్ ప్రకటించారు. అవి అమలవాలంటే ఆయనకు ఈ రాష్ట్ర ప్రజలు అధికారం అప్పగించాల్సి ఉంటుంది. అది తేలేందుకు ఇంకా చాలా సమయముంది. వైయస్ జగన్ ప్రకటించిన కొన్ని పథకాలు ప్రజలను బలంగా ఆకట్టుకొనేట్లే కన్పిస్తున్నాయన్నది విశ్లేషకుల మాట. తెలంగాణపై జగన్ తన పార్టీవైఖరేంటో తెలపక గోడ మీద పిల్లి వాటం కనబరచారని తెలంగాణా వాదులు చెబుతున్నారు.

## అవినీతి అంటుకుంటూనే ఉంది


యుపిఎ ప్రభుత్వం 2జి స్పెక్ట్రం కుంభకోణంలోంచి బయటపడేట్లు కన్పించటంలేదు. తమ చిత్తశుద్ధిని ప్రజలు శంకించకుండేట్లు ఒకరి తర్వాత ఒకర్ని జైలుకు పంపుతూనే ఉంది. ఈ రాజీనామాలు, తర్వాత జైలు జీవితాలు ఇక్కడితోనైనా ఆగుతాయా లేక మున్ముందుకు సాగుతాయా అన్నది కాలమే చెబుతుంది. యుపిఎ ఈ గండం నుంచి గట్టెక్కడం కొంచెం కష్టంతో కూడుకున్నదేనని విశ్లేషకులు అంటున్నారు.

## తెలంగాణలో పట్టు బిగుస్తోంది

ఈసారి తెలంగాణ ప్రాంత నాయకులందరు ఓ రకంగా తమ జెండాలను ప్రక్కన పెట్టినట్లే. ఇది ఇంతకు మునుపెన్నడూ జరగనిది. తెలంగాణవాదం బాగా బలపడేందుకు, ఇప్పటి పరిస్థితికి కాంగ్రెస్ అధిష్టానం అలసత్వమే కారణమని ఇతర పార్టీల వారు అంటున్నారు. ఆ అలసత్వమే త్వరలో తెలంగాణపై ఏదో ఓ నిర్ణయాన్ని ప్రకటించక తప్పని పరిస్థితి కాంగ్రెస్ కోరితెచ్చుకుందంటున్నారు. కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయం ఎలా ఉంటుందోనన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి.

*టూకీగా :* టీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమవ్వాలి. అప్పుడు రెండు ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నది హైకమాండ్ ఆలోచన. టీఆర్ఎస్ విలీనం జరిగితే తెలంగాణా తప్పక కాంగ్రెస్ ఇస్తుంది. పెద్దలు కెసిఆర్ ఈ విషయం ఆలోచించాలని ఓ చర్చావేదికలో మధుయాష్కి అన్నారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.

★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని యేసును గురించి అన్నారు.

ఈ సంగతి బైబిల్లో చదవగలం. యేసు చేసినది ఒక గొప్ప ఉపకారం. అయినా దెయ్యాలకు అధిపతియని ఆయనకు వారు పేరుపెట్టారు. మనమే అటువంటి పనిచేస్తే ఎవరైనా మనల్ని అలా అంటే ఊరుకుంటామా? ఆలోచించండి! ఆయన 'శాంతమూర్తి' కాబట్టే ఊరుకున్నారు.

అలాగే సువార్తా ప్రయాణంలో కానాను స్త్రీ యేసుక్రీస్తు యొద్దకు వచ్చి తన కుమార్తెకు పట్టిన దయ్యాన్ని వదిలించమని వేడుకుంది. తన కుమార్తె బహు బాధపడుచున్నదనీ విన్నవించింది. ఆయన ఆమెతో ఒక మాట కూడా మాట్లాడలేదు. ఆయన శిష్యులు ఈమె మన వెంట వస్తూ గోల చేస్తుంది కాబట్టి ఈమెను పంపివేయాలని చెప్పారు. ఆయన దేవునిచే ఇశ్రాయేలు యొద్దకే పంపబడ్డారని నిరంతరము జ్ఞాపక ముంచుకొన్నవారు కాబట్టి కానాను స్త్రీతో ఏమీ మాట్లాడలేదు. ఆవిధంగా ఆమెయెడల శాంతము చూపి లేఖనాలలో గల దేవుని మనస్సును గౌరవించారు. అయినను కానాను స్త్రీ ఆయనకు మ్రొక్కి మరల మరల అడుగుచుండగా తన శిష్యులు విసిగినట్లు ఆయన విసుగలేదు. అమ్మా నీ విశ్వాసము గొప్పది అన్నారు. నీవు కోరినట్టే నీకు జరుగుతుందని చెప్పారు. ఆ క్షణంలోనే ఆమె కుమార్తె బాగుపడినట్లు బైబిలునందు వ్రాయబడింది.

ఆయన వెనుకనున్న శిష్యులు విసిగినను, ఆయన విసుకక ఆమె కుమార్తెను స్వస్థపరిచారు. కేకలు వేస్తూ విసిగించినామెను మన ప్రభువైన యేసు అమ్మా అని పిలిచారు. ఆయన ఎంత గొప్ప 'శాంతమూర్తో'!

యూదులు విశ్రాంతి దినమున ఏ పనీచేయని ఆచారము గలవారిగా బైబిలు నందు కనబడతారు. ప్రభువైన యేసుక్రీస్తు కూడా యూదులే. విశ్రాంతి దినాన యేసు అప్పటికి 38 సంవత్సరముల నుండి వ్యాధితో బాధపడుచున్న ఒకని స్వస్థపరిచారు. అది విశ్రాంతి దినమగుటవల్ల ఆచారములకు విలువచ్చే యూదులు దాన్ని తప్పుగా భావించారు. స్వస్థపడిన వాడు యేసునుగూర్చి, ఆయన తనకు చేసిన మేలును గూర్చి చెప్పసాగెను. ఇందు నిమిత్తమై వారందరును యేసును హింసించారు.

(వచ్చే సంచికలో...)


## అడ్మిషన్లు ప్రారంభమైనవి

2011 సం॥కు గాను ఆంధ్రప్రదేశ్ బెస్ట్ స్కూల్ అవార్డు పొందిన

**శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్**

**సదాశివ పేట్, మెదక్ జిల్లా.**

అత్యాధునిక సౌకర్యాలతో
నేటికి సాటిలేని విజయాలతో
గత 4 సంవత్సరాలు పూర్తిచేసుకొని
5వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా
పాఠశాలను ఆదరిస్తున్న
**సదాశివ పేట పట్టణ ప్రజలకు**
ధన్యవాదాలతో...

మీ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్



ప్రధానోపాధ్యాయులు
**శ్రీ బి.వి. శ్రీరామశర్మ**


# బ్రదర్ x డాక్టర్... మీకేది ఇష్టం?

క్రైస్తవుల్లో అనేకులు డాక్టర్లుగా చలామణి అయిపోతున్నారు. డాక్టర్లంటే మెడికల్‌కు సంబంధించిన వారనుకునేరు! వీరంతా డాక్టరేట్ పట్టాపుచ్చుకున్న వారట! ప్రతీ బోధకుడూ/బోధకురాలూ తమ పేర్లకు ముందర డా. అని రాయించుకుంటున్నారు. అందులో కొందరు బైబిలుకు సంబంధించిన వేవో వ్రాసి డాక్టరైతే, మరి కొందరివి సేవాపరంగా ఇచ్చే గౌరవ డాక్టరేట్లట! వీటిని, మరికొన్ని పనికిమాలిన సర్టిఫికేట్లు ఇచ్చేందుకు బోగస్ కాలేజీలు వీధికొకటి వెలిసాయి. ఈ కాలేజీల వారికి కావల్సింది కేవలం ధనం మాత్రమే. అదిచ్చిన వారందరికి రెవరెండ్లు, బిషప్‌లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారు. అడిగితే మా సర్టిఫికేటు ఫలానా దానికి ఉపయోగపడుతుంది.. దానికెంతో విలువుందని చెప్పట్లేదు కదా బ్రదర్ అంటుంటారు. ఇటువంటి దౌర్భాగ్యపు బైబిలు కాలేజీల వల్ల ఆత్మజ్ఞానం, అక్షరజ్ఞానం లేనివారు సహితం పై బిరుదులు పొందేస్తున్నారు. అవన్నీ సేవకు ఎందుకూ కొరగావని అనేక ప్రాంతాల్లో కాలేజీలు నడిపేవారే చెబుతున్నా గ్రహించరు. సేవకు బిరుదులు అక్కర్లేదు. తమ పేరుకు ముందు 'డాక్టర్' అని కనబడుట వల్ల అనేకులు లోకాతిశయం, అల్పసంతోషం పొందగలుగుతున్నారేమో గాని శాశ్వత సంతోషం బైబిల్లో దేవుని మనస్సు ఎరిగిన వారెవరూ పొందలేరు. క్రైస్తవేతరుల్లో ఇదో చర్చకు అనేక చోట్ల దారితీస్తుంది. చాలా ప్రాంతాల్లో... 'బ్రదర్ మీ క్రైస్తవుల్లో అందరూ డాక్టర్లేనా? డాక్టరేట్ పొందుట అంత సుళువా?' అంటూ ఇతరులు ప్రశ్నిస్తుంటారు. అవును మరి, **ఓ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాలన్నా, గౌరవ డాక్టరేట్ పొందాలన్నా ఎంత కష్టతరమో వారికి తెలుసు.** కాబట్టే వారలా ప్రశ్నిస్తున్నారు. ఇది మనలోనూ కొందరికి తెలుసు. యూనివర్సిటీల ద్వారా డాక్టరేట్లు వీళ్లకు, ధనాపేక్ష గల వీరి సేవకు వచ్చుట అసంభవం. అందువల్ల కాలేజీ ఏదైతేనేం మనకు డాక్టరేట్ ఇస్తుంది కదా! తీసేసుకుందామన్న ధోరణే క్రైస్తవ్యంలో ప్రబలుట కడుశోచనీయం..హేయం! మన పేరుకు ముందర 'బ్రదర్' అని ఉండుటే ఎంతో ఆశీర్వాదకరం. ఇది బైబిలు చెప్పిన 'సత్యం'. బ్రదర్ అంటే మనం యేసుక్రీస్తు ప్రభువుకు తమ్ముళ్లం, చెల్లెళ్లం అని అర్థం. దాన్ని త్రోసిరాజని లోకాన్ని అనుసరిస్తూ పరలోక ఉద్దేశ్యాన్ని తృణీకరించుట లోకాతిశయం. ఇట్టి అతిశయం తర్వాతి దినాల్లో అంతకంతకూ అట్టివారిని సేవలో దిగజార్చి లోకంలో కృంగదీస్తుంది. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే అట్టి 'డాక్టర్లు' చెడి'పోయారు'. మీరా కోవలో ఉన్నారేమో సరిచూచుకోండి. ఉంటే సరిచేసుకోండి.

**లోకాన్ని క్రైస్తవులు అనుసరించరాదన్నది దేవుని మాట. లోకమే క్రైస్తవులను గౌరవించి, వారి మార్గాన్ని అనుసరించాలన్నది దేవుడు మనకు బైబిలు ద్వారా నిరంతరం చూపుచున్న బాట.** పేరుకు ముందర 'డాక్టరేట్లు' తదితర 'బిరుదులకై' వెంపర్లాడతారో లేక యేసుక్రీస్తు వలే లోకానికి ఉపయోగపడుతూ మంచి సేవకునిగా గుర్తించబడతారోనన్నది అట్టివారే ఆలోచించుకోవాలి. దేవునికి లోబడాలి. లేకుంటే బైబిలన్నట్లు నాశనపాత్రులై'పోతారు'. జాగ్రత్త సుమా!.


An Upgraded Episcopal Diocese and Public Religious Charitable Trust (I.T. Act 1882-Regd. No. 529/06) Registered Under Section 12 AA (1) (b) (i) of the Income Tax Act, 1961. Scheduled under part 1 Section 5 (1) part IV Sections 32, 33, 34, 37, and Part VI section 64 of the Indian Christian Marriage Act 1872. (15/1872) Constituted under the Christian clergy Rites and traditions.

**INDIAN NATIONAL APOSTOLIC DIOCESE-INA-DIOCESE**

# 7. Church Street, Ashok Nagar, Gudiyatham - 632 602.
Vellore District. TN. India.

INA డయాసిస్ వారి ద్వారా నిజముగా దైవసేవలో సంఘము ఉన్న దైవజనులకు భారతదేశ చట్ట ప్రకారం మీరే వివాహములు చేయుటకు EPISCOPAL అధికారము కల్పించబడును. మరియు Theological B.D. ట్రైనింగ్ చేయుటకు ప్రవేశము కల్పించబడును.

INAD ద్వారా వివాహ లైసెన్స్ కావలసినవారు :

1. 5 పాస్‌పోర్టు సైజు, 5 స్టాంప్ సైజు ఫోటోలు జతపరచవలెను.
2. ఐడెంటిటి కార్డు (రేషన్, డ్రైవింగ్, ఓటరు) ఏదో ఒకటి జతపరచవలెను.

వివరములకు, అప్లికేషన్ కొరకు అడ్రస్ :

**రెవ. డా॥ జె. ప్రభుదాస్,** INAD Oversear, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి - 522 202. గుంటూరు జిల్లా. సెల్ : 9000393710


**లోకోక్తులు:**

❖ ఆలోచనకు కార్యరూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది. - బుద్ధుడు

❖ ఆత్మ విశ్వాసం మంచిదేగాని, అది శృతిమించితే సమస్యే - గాంధీజీ

❖ ఒక వ్యక్తి గుణగణాలను పరిశీలించాలనుకుంటే అతనికి అధికారం ఇచ్చి చూడండి - జాన్సన్


*Syam Thota (TSR)* యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576


**గమనిక**

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్


యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**



ALL WALL & FLOOR TILES

SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి: 5 సంచిక: 22 1-15 జూలై 2011

★ ★ ★

# దేవాసక్తి

ప్రతివారు తమ తమ ఆలోచనా విధానాలను బట్టి పలు రకాల ఆసక్తి కలిగుంటారు. కొందరికి మాత్రం తమ పరిధులను దాటి మంచి చేయాలన్న ఆసక్తి ఉంటుంది. అది మంచిదే. ఏ ఆసక్తి అయినా లోకోపయోగమైన వాటిపై ఉంటేనే సమాజానికి మేలు కలిగిస్తుంది. మనిషిలోనున్న ఆసక్తే అనేక నూతనావిష్కరణలకు నాందిపలుకుతుంది. ఆ ఆవిష్కరణలే ప్రపంచాన్ని సర్వతోముఖాభివృద్ధిలోకి నడుపుతున్నాయి. ఎందరో మహానుభావులు వారికున్న ఆసక్తితో తమ తరం వారికే గాక భావితరాల వారికి అవసరమయ్యే వాటిని కనిపెట్టారు... కనిపెడుతూనే ఉన్నారు. ఆసక్తి లేనివారు ఈ లోకంలో ఏమీ సాధించలేరు. తుదకు తమ ఉనికిని కూడా కాపాడుకోలేరు.ఎవరి ఆసక్తి అయినా ముందుగా వారి కుటుంబాన్ని పురిగొల్పగలిగితే చాలు. సమాజంలో మార్పు దానంతటదే వస్తుంది. కీడు చేసేందుకు ఆసక్తి కనబర్చు వారి జీవితాలెలా ముగుస్తాయోనన్న దానికి చరిత్రే దర్పణం. అందువల్ల చెడు ఆలోచనే ఉండరాదు. సమాజంలో తలిదండ్రులు ఇది పాటిస్తే చాలు. బిడ్డలు భవిష్యత్ నిర్మాణకులవగలరు. ఆధ్యాత్మికంగా చూస్తే 'దేవాసక్తి' కలిగుండాలని బైబిల్ చెబుతుంది. అట్టి ఆశక్తి ఉన్నవారి యెడల దేవుడే 'ఆసక్తి' కలిగుంటారని బైబిలు భరోసానిస్తుంది. దాన్నిబట్టి క్రైస్తవులంగా మనం సంతోషించాలి. మన యెడల దేవునికే ఆసక్తి ఉంటే మన బ్రతుకులను గూర్చి చెప్పేదేం ఉంటుంది! మనల్ని సమాజం ఓ మాదిరిగా తీసుకుంటుంది. చిన్ననాట నుండే బిడ్డలకు 'దేవాసక్తి'ని పెంపొందించుటకు తలిదండ్రులు తప్పక కృషిచేయాలి. అలా చేయాలంటే ముందుగా తలిదండ్రులు 'దేవాసక్తి'తో జీవించాలి.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 85

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

నేడున్న ప్రపంచంలో మేటిగా రూపింపబడిన వస్తువులు అనేకం. నేడే కాదుగాని పురాతణ కాలంలో నిర్మింపబడిన కట్టడాలు కూడా నేటికీ మేటిగా కనబడుతూ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. వాటిని నిర్మించుటకు ఎన్నో ఏళ్లు పట్టి ఉండొచ్చు. అవి ఎంతో ఖర్చుతో నిర్మించినవిగావచ్చు. వాటి నిర్మాణాలకు వాడబడినవి ఈ సృష్టిలో ఉన్న పదార్ధాలేనన్నది గమనార్హం. ఎందుకంటే మనిషి నిర్మించిన ప్రతి పరికరము, భవనాలు, కట్టడాలు మొదలగునవేవైనా ఈ సృష్టిని ఆధారం చేసుకొని నిర్మించినవే. వాటిని చూచి వాటి చరిత్రను మనం తెలుసుకొనేందుకు అనేకులు వేగిరపడుట తెలిసిందే. అలా వేగిరపడుటకు కారణం, వాటిలో అనేకం మన పుట్టుకకు పూర్వం నిర్మించినవగుటన్నది సత్యదూరం కాదు. అందువల్ల వాటిని గురించి తెలుసుకొనేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. మన కాలంలోనే ఎన్నో అబ్బురపరచే నిర్మాణాలున్నాయి. వాటికోసం అంతగా శ్రద్ధ చూపం. ఇది సహజం. ఉదాహరణకు ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనం దుబాయిలో నిర్మించబడింది. దాని గురించి అంతగా ఆలోచిస్తున్నారా? దాని గొప్పతనాన్ని గుర్తుంచుకుంటున్నారా? ఇందునుబట్టి మనకు ముందు తరాల్లో జరిగే వాటిని గురించి తెలుసుకొనుటకు అధికమక్కువ చూపుతామన్నది నిర్వివాదం. పూర్వం నిర్మించిన అనేక కట్టడాలను గూర్చి పాఠ్యాంశాలుగానో, లేక అక్షరరూపంగానో చదువుతూనే ఉన్నాం. ఆ నిర్మాణాలను నిర్మించింది మనిషేనన్నది మనకు తెలుసు. మరి మనిషిని నిర్మించింది ఎవరు? మనిషి జీవించాలంటే ప్రాణం ఉండాలి, ఆ ప్రాణం రక్తం రూపంలో శరీరంలో ప్రయాణించాలి, అలా ప్రయాణించాలంటే అవయవాలతో కూడుకున్న దేహం ఉండాలి. దానికి సాక్ష్యం మనిషి రూపం. మనిషి నిర్మాణమే ఈ లోకంలో సంభ్రమాశ్చర్యాలకు నిలయం. మనిషి ఆవిర్భవించినది మొదలుకొని నేటివరకున్న వారిని ఇంతమందని లెక్కించలేం. ఏ జీవులను గూర్చి చెప్పలేం. ఒకసారి ఆలోచించండి. నేడున్న జనాభాయే రోజురోజుకో సంఖ్య మారుతుంది. మరి నాటినుండి నేటివరకు నిర్మింపబడిన వారిసంఖ్యను ఎలా లెక్కించగలము? అసాధ్యం. ఇంతమందిని నిర్మిస్తున్నది ఎవరు? దేనినైనా నిర్మించాలంటే దానిని నిర్మించుటకు ఎవరోఒకరు ఉండాలి కదా. దానంతటదే నిర్మింపబడదు గదా. మరి మనిషిని నిర్మిస్తున్నది ఎవరు?

ఇప్పుడున్న కాలంలో టి.వి.లను పోలిన టి.విలు, సెల్‌ఫోన్లు పోలిన సెల్‌ఫోన్‌లు ఇలా ప్రతి వస్తువుకు డూప్ తయారవుతుంది. అలాగే మనిషికి కూడా డూప్‌ను చేయగలమా? ఎందుకంటే నేడున్న సైన్స్ పరిజ్ఞానం మనిషి చేతివ్రేలి ముద్రలే కాదుగాని పెదవులమీద ఉన్న గీతలు కూడా ఒకరికొకరివి కలవవని చెబుతుంది. దీన్నిబట్టి ప్రతి మనిషి నూతన సృష్టి. ఒక క్రొత్త నిర్మాణము మరియు క్రొత్త రూపం. ఇది ఎలా సాధ్యం. మనం ఒక వెయ్యిమందికి పేర్లు పెట్టమంటే ఎక్కడో ఒకచోట వచ్చిన పేరే మరోసారి వచ్చేస్తుంది. అలాంటిది సృష్టి ఆరంభంనుంచి నేటి వరకు ఉన్న మనుష్యులకు పెదవులపై ఉన్న గీతలు కూడా కలవకుండా నిర్మిస్తున్నది ఎవరు? ఇలా నిర్మించేది దేవుడేనని ఆధ్యాత్మికులు ఘంటాపథంగా చెబుతారు. మనుష్యులను నిర్మించుటకు గల కారణం.. దేవునిది అద్వితీయ రూపం. అందువల్ల ఆయనను పోలి ఎవరి రూపం ఉండదు. కాబట్టి ఆయన మనుష్యులను కూడా ఒకరిరూపం ఇంకొకరికి కలవకుండా నిర్మించారు, నిర్మిస్తున్నారు, నిర్మిస్తూనే ఉంటారు. లోకానికి దేవుడు ఒక్కడే. అలాగే మనిష్యుల్లో కూడా ఎవరికి వారే అద్వితీయులు. ఇందునుబట్టైనా మనం 'లోకంలో' ఒక్కరము కాదు 'లోకానికే' ఒక్కరమని గమనించాలి. ఇది గ్రహించక అనేకులు తమ జీవితాలను అర్థంతరంగా ఆర్పేసుకుంటున్నారు. కొంతమంది వ్యర్థంగా జీవిస్తున్నారు. మరికొందరు ఎలా జీవించాలో తెలుసుకోలేకపోతున్నారు. దేవునికి అనుకూలంగా జీవిస్తే ఆయన మహిమతో మనల్ని నింపుతారన్నది బైబిలు ఇచ్చిన భరోసా.

# మునిగిపోతున్న పేతుర్లే ఎక్కువ!

అవును, ఈ మాట నిజం. సేవలోకొచ్చిన కొత్తలో చూచేది **'పరలోకం'** వైపు.. **'యేసు'** వైపే. తర్వాతి దినాల్లో చూచేది మాత్రం **'లోకం'** వైపు.. **'కాసు'** వైపే. ఇలాంటి సేవకులెందర్నో చూచాం.. చూస్తున్నాం. ఇది దేవునికెంత మాత్రం ఇష్టంలేనిది. పేతురు లోకాన్ని చూచి మునిగిపోతున్నప్పుడు ప్రభువా, నన్ను రక్షించుమని 'కేకలు' వేసాడు. రక్షించబడ్డాడు. 'యేసు'ని గాక 'కాసు'ని చూచి సేవలు చేస్తున్న వారికి అది మాదిరి కావాలి. అలా మారుమనస్సు పొంది ప్రభువుని రక్షించుమని వేడుకుంటే ఎందరో సేవకులు నశించకుండా నేటికీ సేవ చేస్తూండుట మనం చూచి ఉండేవారము. సాతాను అహంభావాన్ని కలిగించుటవల్లే నశించిన ఆయా సేవకులు ప్రభువు వల్ల రక్షించబడలేకపోయారు. సేవలో నశించిపోతున్న వారు సాతాను కలిగించిన అతిశయాన్ని వీడాలి. ప్రభువుని వేడుకోవాలి. **సేవలో 'కాసు' వైపు, 'లోకం' వైపు చూడక 'యేసు' వైపు 'పరలోకం' వైపు** చూడాలని ఆశిస్తూ... -వైయల్ రవిరాజు

**గమనిక:** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C — Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్: వై.ఎల్. రవిరాజు




**జూలై 1**

❖ క్రీ.శ. 1852లో దేశంలో పోస్టల్ స్టాంపుల వినియోగం సింధ్ ప్రాంతంలో మొదలైంది.

❖ క్రీ.శ. 1964లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) స్థాపన.

**జూలై 3**

❖ క్రీ.శ. 1928లో ప్రపంచంలోనే మొదటిసారిగా లండన్‌లో టీవీప్రసారాలు రంగుల్లో ప్రసారమయ్యాయి.

**జూలై 4**

❖ క్రీ.శ. 1776లో బ్రిటన్ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా జార్జివాషింగ్టన్ నాయకత్వంలో పోరాడిన అమెరికన్లు స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు.

❖ క్రీ.శ. 1897లో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జననం.

**జూలై 5**

❖ క్రీ.శ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిచ్చే విషయమై రూపొందించిన బిల్లు బ్రిటన్ పార్లమెంటులో చర్చకు వచ్చింది.

❖ క్రీ.శ. 2005లో మువ్వన్నెల జెండాను ఒంటిపై ధరించేందుకు ఉన్న నిబంధనలను ఎత్తివేస్తూ కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

**జూలై 6**

❖ క్రీ.శ. 1885లో కుక్కకాటుకు లూయీపాశ్చర్ మందు(యాంటీరేబిస్ వ్యాక్సిన్) కనుగొన్నారు. పశువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులను జోనసెస్ వ్యాధులంటారు. అలా సంక్రమించే రేబిస్‌ను అరికట్టేందుకు పాశ్చర్ వ్యాక్సిన్ కనుగొన్న సందర్భంగా ఈ రోజును 'వరల్డ్ జోనసెస్ డే' గా జరుపుకొంటారు.

**జూలై 8**

❖ క్రీ.శ. 1497లో భారతదేశానికి సముద్ర మార్గం కనిపెట్టేందుకు పోర్చుగల్ నావికుడు వాస్కోడగామా నాలుగు నౌకలతో లిస్బన్ రేవు నుంచి బయలుదేరాడు.

**జూలై10**

❖ క్రీ.శ. 1938లో అమెరికన్ కోటీశ్వరుడు హోవార్డ్ హ్యూగ్స్ 91 గంటల్లో విమానంలో ప్రపంచాన్ని చుట్టొచ్చి రికార్డు సృష్టించాడు.

**జూలై11**

❖ క్రీ.శ. 2006లో ముంబై సబర్బన్ రైళ్లలో జరిగిన ఏడు వరస పేలుళ్లలో 181 మంది ప్రయాణికులు అసువులుబాశారు. మానవతా హృదయంతో స్పందించిన జనం కులమత భేదాలు లేకుండా బాధితులను ఆదుకుని తీవ్రవాదుల చర్యకు చెంపపెట్టు సమాధానమిచ్చారు.

**జూలై13**

❖ క్రీ.శ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిచ్చేందుకు రూపొందించిన బిల్లు బ్రిటన్ పార్లమెంటు ఆమోదం పొంది చట్టమైంది.

**జూలై14**

❖ క్రీ.శ. 1789లో ఫ్రాన్స్‌లో బాస్టిల్ కోట పతనమైంది. ఫ్రెంచి విప్లవంలో ఇది ప్రధాన ఘటన. ఈ రోజును ఫ్రాన్స్ జాతీయదినంగా పాటిస్తారు.


**బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.**

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## ఆల్‌క్రిస్టియన్ రైట్సు అంటే అర్థం



**పాస్టర్ కె. సుందర్ రాజు**

అఖిలాంధ్రప్రదేశ్ క్రైస్తవ హక్కుల ఐక్యపోరాట సమితి విశ్వాస సంబంధమైన మంచిపోరాటము 1తిమోతి 6:12 – 2తిమోతి 4:7 అను లేఖనాలు క్రైస్తవ భక్తులకు బాగా తెలియును. ప్రియా దైవ జనాంగమా మంచి పోరాటము పోరాడుము భారత దేశ క్రైస్తవ జనాంగమా! మీరు గొప్పవారు. ఎందుకంటే ప్రపంచములో ఎవ్వరి నడిగినా ఎవ్వరిని గొప్పవారని అంటారంటే! గొప్ప దేవుని ఎరిగిన వారే గొప్ప వారంటారు. పరిశుద్ధ గ్రంథము సెలవిస్తున్నది. ఆ గొప్ప రక్షకుని ఎందరు తమ సొంత రక్షకునిగా అంగీకరిస్తారో వారందరూ ఆ గొప్ప దేవునికి బిడ్డలవుతారని లేఖనాలు సెలవిస్తున్నాయి. అయితే ఈ లోకములో ఎవరు ఎవ్వరినీ చిన్నచూపు చూస్తారంటే అధికారులు అన్ని మతాలవారు అన్ని ప్రభుత్వ రంగాలలో పరిపాలించిన మేధావులు 62 సంవత్సరాలుగా క్రైస్తవులు అనబడిన దైవ భక్తులను అని మీరు గమనించాలి. ఎలాగంటారా! అయితే ఇకలోతుగా గ్రహించుటకు ప్రయత్నించండి. క్రైస్తవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు కె.సుందరరాజు అను దైవ సేవకునిలో దేవ దేవుడు ప్రవేశపెట్టిన భారాన్ని మీరు గమనించి ఈ ఆధ్యాత్మిక పోరాట పటిమకు మీ వంతు బాధ్యతగా మనదేశానికి మీ ప్రాంతానికి మీ సేవలందించాలని, ఆల్ క్రిస్టియన్ రైట్స్ వ్యవస్థాపకులు కె.సుందర్‌రాజ్ నుండి దేవుడు ప్రవేశపెట్టిన భారముతో కూడిన కొన్ని ప్రాముఖ్యమైన అంశములు ఈ చిన్న పుస్తకమునందు పొందుపరచుచున్నాము. ఈ భారతదేశముపై ఆవేదన వారిదేనని అనుకుంటే పొరబడ్డవారమవుతాము. భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చిన 60 సంవత్సరాలలో అందరూ క్షేమముగా వున్నా క్షామ కాలము నెదుర్కొనువారు ఎవరంటే వారు క్రైస్తవులే, అన్ని కులముల వారు అన్ని మతముల వారు వారి వారి భక్తిని ఎంతో స్వేచ్ఛగా కొనసాగించుకోంటూ వుంటే అణగారిన వారు. అణిచివేయ బడతున్నవారు ఎవరంటే వారు క్రైస్తవ భక్తులేనని, జరిగిన చరిత్ర గతించిన కాలము సాక్ష్యమిస్తున్నది. ప్రియ పరిశుద్ధ జనాంగమా! మనము ఈ అష్ట కష్టాలపాలు కావడానికి ఎవరు కారకులు. క్రైస్తవ బిడ్డలకు ఎంత నష్టం వాటిల్లింది అంటే మీరు ఏనాడైనా గ్రహించారా? మీరు ఏదైనా ఒక ప్రయత్నము చేశారా? ఈ నిజమైన భక్తినవలంబించి అమాయకంగా అన్యుల చేతిలో అణిచివేయబడి ఎందరు హతులైపోతున్నారో? యదార్థముగా దైవ ధ్యానము చేసి ఇతరులకు మేలు చేయాలని మీరెప్పుడైనా ఆలోచించారా! అయితే మీ జవాబు ఏదైనా కావచ్చు నేను చెప్తున్నాను. మనకు బ్రిటిష్ పరిపాలకుల చేతిలో నుండి స్వాతంత్ర్యము వచ్చి 62 సంవత్సరాలు దాటుతూ వున్నా, ఒక్క క్రైస్తవ పరిశుద్ధ జనాంగమునకు మాత్రము నేటికి స్వాతంత్రము రాలేదని మీకు వివరించడము కోసమే ఈ చిన్న పుస్తకము ద్వారా మీకు అనేక గూఢమైన సంగతులు మీకు రెండు కోణములలో మీకు వివరించడానికే మొదటిది దేవుని వాక్యము భారత రాజ్యాంగము, ఈ రెండు కోణాలలో దేవుని ప్రతినిధిగా దేవుని రాయభారిగా ముందుకు వస్తున్నా దేవుని రాయబారి ఔషధము వంటివాడని సామెతలు 13:17, నమ్మకమైన దేవుని రాయభారిగా ఏమి ఆశించకుండా ఏ జిల్లాలో వున్నా ఏ రాష్ట్రములో ఏ చిన్న గ్రామములో వున్నా మీకు మేము పై రెండు కోణములలో మీకు సహాయ మంది చుటకు ఆల్‌క్రిస్టియన్ రైట్స్ ఏ సమయములో నైనా మీకు దేవుని తరపున మేలు చేయడానికి సిద్ధముగా వున్నది.

**క్రైస్తవ/మైనారిటీ/పేద,బడుగు, బలహీనవర్గాల మరియు (EBC) ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు**

**శుభవార్త**

* మీరు ఇంటర్మీడియట్ పాసైనారా! EMCET వ్రాయలేక పోయారా!లేక ర్యాంకు సాధించలేక పోయామని చింతుస్తున్నారా!
* లక్షలు వ్యయంచేసి లక్షల ఖరీదైన ఇంజనీరింగ్ విద్యపొందలేదని నిరుత్సాహంతో ఉన్నారా! అయితే దేవుని ప్రణాళిక మేర మీకోసం...

క్రైస్తవులచే నిర్వహించబడుతున్న

**GDMM**

**గురివిందపల్లి దేవానందం మేరి మెమోరియల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ఫర్ వుమెన్**

కృష్ణాజిల్లా, నందిగామ కేంద్రంగా దైవ ప్రేరణతో నిర్మించబడ్డ మహిళా ఇంజనీరింగ్ కాలేజి. గత నాలుగేళ్లగా ఆంధ్రప్రదేశ్‌లోనే ది బెస్ట్ ఇంజనీరింగ్ కాలేజిగా ప్రభుత్వంచే గుర్తించబడ్డ ఏకైక మహిళా ఇంజనీరింగ్ కాలేజి GDMM కాలేజి నందిగామ.

తమిళనాడులోనే అత్యంత పేరెన్నికగన్న మన క్రైస్తవ ఇంజనీరింగ్ కళాశాల "కారుణ్య" కళాశాల ప్రేరణతో క్రైస్తవ భక్తి ప్రమాణాలతో ఇటు విద్యతోపాటు దైవభక్తిని దేశభక్తిని కూడా పాదుకొల్పేదిశగా, కాంపస్‌లోనే హాస్టల్ ఫెసిలిటీ, ఉదయ, సాయంకాలాలలో దైవ ప్రార్ధనలు , ఆదివారం ఆరాధనలకు పరిశుద్ధాత్మ నింపుదల గలిగిన అందమైన ఆలయప్రాంగణం కలిగి కాలేజి యజమాన్యం రెసిడెన్సి కూడా కాంపస్ ప్రాంగణంలోనే ఉండి కేవలం విద్యార్ధినుల కోసం సోలార్ ఫెన్సింగ్‌తో పూర్తి భద్రతనిచ్చే ఆంధ్రప్రదేశ్‌లోనే ఏకైక విద్యాసంస్థ జి.డి.యం.యం.ఇంజనీరింగ్ మహిళాకాలేజి

ఈ కాలేజీనందు మీ పిల్లలను చేర్పించండి. భక్తి, శ్రద్ధలతోకూడిన ఉన్నత ప్రమాణాలతో మంచి ర్యాంకులతో ఇంజనీరింగ్ పూర్తి చేయండి. నేటి యువతకు మంచి భవిష్యత్ కల్పించండి.

క్రైస్తవ సంఘాలు, పెద్దలు మీమీ సంఘాల్లో మన GDMM కాలేజీని గూర్చి తెలియజేయండి. ఈ కాలేజి కొరకు ప్రార్ధించండి. దైవసేవకులు విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే రూటులో నందిగామలో కాలేజీని దర్శించి, ప్రార్ధించి వెళ్ళవలసిందిగా మీకు మా ఆహ్వానం తెలియజేస్తున్నాం. రండి. ప్రార్ధించండి. ఆశీర్వదించండి.

మరిన్ని వివరాలకు : **కవరు వెనుకపేజీ చూడగలరు.**

**గురివిందపల్లి దేవానందం మేరి మెమోరియల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్&టెక్నాలజీ ఫర్ వుమెన్ (GDMM)**

మరిన్ని వివరాలకు: రామన్నపేట, నందిగామ, కృష్ణాజిల్లా

**Cell No: 9849202841, 9985103566, 8179133791**

e-mail : principalgdmm@gmail.com, website : www.gdmm.ac.in

## చాకిరేవు

-ఎడిటర్

# డబ్బుందా.. అయితే మీరే బోధకులు !

❑ అందుకు ఫెలోషిప్పులు, చర్చిలనే కట్టడాలున్నాయి!

❑ పాస్టర్స్ ఫెలోషిప్పులు వందరూపాలు, భోజనాల కోసమేనా?!

రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల ఏదో ఓ రోజున వారి నిర్ణయాలను, అనుకూలతలను బట్టి 'సేవకుల సదస్సు' లేక 'పాస్టర్స్ ఫెలోషిప్'ల పేరట కాపర్లు కూడుకొంటుంటారు. ఈ ఫెలోషిప్పుల్లో ప్రసంగాలకు చాలా ప్రాంతాల్లో డబ్బున్న వారినే బోధించేందుకు పిలిపించుకుంటుంటారు. వారు డబ్బులివ్వాలి. ఆ డబ్బులతో ఆ సమయాన భోజనాలు ఏర్పాటు చేస్తారు. ట్రావెలింగ్ పేరున కనీసం వందరూపాయలు ఒక్కో కాపరికి ముట్టజెప్పాలి. లేకుంటే పిలవరు. **వాక్యావగాహన, వాక్యంలో పట్టు లేకున్నా అలా డబ్బులివ్వగలిగే వారినే బోధించేందుకు పిలుస్తారు. ఇది దేవునిలో ధౌర్భాగ్యస్థితి. వాక్యంలో పట్టున్నా డబ్బులివ్వగలిగే స్థోమత లేకుంటే పిలువకపోవటం కడుశోచనీయం. ఇదే జాఢ్యం అనేక చర్చిలకు అంటుకుంది. చర్చిల్లో బోధలూ డబ్బులిచ్చే వారికే దక్కుతున్నాయి.**

డబ్బులిచ్చే వారినే బోధలకు పిలుచుకొనే ఫెలోషిప్పుల్లో ఎప్పుడూ ఆధిక్యతా పోరాటాలే. ఒకరంటే ఒకరికి అసలే పడదు, పొసగదు. నిందారోపణలకు అంతే ఉండదు. డబ్బున్న వారితో ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పబ్బం గడిపేస్తుంటారు. తద్వారా వారికేమో ఛీ ఈ కాపర్లందరూ ఇలా తయారయ్యారేంటి? అన్న జుగుప్స కలిగిస్తుంటారు. విదేశీ దొరల దగ్గర దండుకొంటూ సేవ వెలగబెడ్తున్న మిషనరీలకేమో వీరి అవసరం ఉంటుంది. అదీ దొరలొచ్చేటప్పుడు మాత్రమే. ఫెలోషిప్పులంటే ఇష్టం లేకున్నా తమ దగ్గరకు దొరలొచ్చారు కాబట్టి వీరిని ఆయా సమయాల్లో ఆ మిషనరీలు వాడుకుంటుంటారు. ఈ కాపర్లపై అప్పుడు మాత్రమే కావల్సినంత ప్రేమ ఒలకబోస్తారు.. ఆకట్టుకొని దొరలకు వీరిని చూపుతారు. నా వెనుక ఇంతమంది ఉన్నారని డబ్బా కొట్టుకుంటారా మిషనరీలు. ఆ సంగతి ఫెలోషిప్పు వారికి తెల్సినా వెళ్లకమానరు. ఎందుకంటే భోజనాలు, ట్రావెలింగ్ ఖర్చులు వస్తాయి కాబట్టి.

అలాంటి ఫెలోషిప్పుల్లో బోధించేందుకు ఎందుకు వెళ్తున్నారని ఏ మిషనరీని ప్రశ్నించినా, ఫెలోషిప్పుల్లో అత్యధిక శాతం పై కోవకు చెందిన వాటిగానే ఉన్నాయని, అందుకెంతో బాధపడుతున్నామని మరలా ఆ మిషనరీలే చెబుతుంటారు. మరెందుకండీ ఇవి అని ప్రశ్నిస్తే ఏం చేస్తాం, ఒకరికొకరం సహకరించుకోవాలి గదా అంటూ ప్రేమ ఒలకబోస్తారు. ఈ విషయమై ఫెలోషిప్పు వారిని అడిగితే ఏదో ఓ రోజున వారు మరింత సహాయం చేస్తారేమోనన్న ఆశే మా చేత అలా చేయిస్తుందంటారు. కాపర్లు ఇలా ఉన్నంత కాలం వారి బ్రతుకుల్లో మార్పు ఏ కోశానా రాదన్నది వాక్య ప్రేమికుల మాట. కాపర్లు వాక్యాసక్తిపరులై, వాక్యాన్ని బలంగా నేర్పే వారినే ఫెలోషిప్పుల్లో బోధించుటకు తీసుకొచ్చే రోజులు రావాలంటున్నారు. అప్పుడే వారి బ్రతుకుల్లో మార్పు ఉంటుందంటు న్నారు. వందరూపాయలకు, భోజనాలకు వెంపర్లాడే ఫెలోషిప్పులు శాపగ్రస్తమై పోతాయంటున్నారు! ఇవన్నీ మిషనరీలపై ఫెలోషిప్పు నాయకులు, ఫెలోషిప్పు నాయకులపై మిషనరీలు, ఒకరిపై ఒకరు చెప్పుకొంటున్నవే. కాపర్లు మిషనరీలు ఇతరులతో పంచుకుంటూ అనేక చోట్ల చర్చలకు దారితీస్తున్నవే.

ప్రియకాపరీ, నీవున్న ఫెలోషిప్పు ఎలా ఉందో చూచుకో. అలాగే మీ దగ్గరకు వస్తున్న మిషనరీల సాక్ష్యం ఈ లోకంలో ఎలా ఉందో చూచుకొనుట మీకు, మీచే నడుపబడుతున్న విశ్వాసులకు మేలు కలిగిస్తుంది. బహు జాగ్రత్త సుమా!

క్రైస్తవేతరులకు

క్రైస్తవులు యేసుక్రీస్తును గూర్చి ఇతరులకు సులువుగా తెలిపేందుకు

## సువార్త సులువుగా...

**దేవుడున్నాడంటే అత్యధికులకు అభ్యంతరం ఉండదు. ఎవరా దేవుడు అంటే? రకరకాల జవాబులొస్తాయి. మనల్ని, సృష్టిని చేసినవాడే దేవుడని మనమంటే వారు అభ్యంతరం చెప్పరు. అలాగే కష్టనష్టాల్లో, సుఖదు:ఖాల్లో మనల్ని కాపాడేవారే దేవుడన్నా ఒప్పుకుంటారు. మరణాంతరం మనల్ని పరలోకం లో చేర్చుకుంటారన్నా నమ్ముతారు. మంచిది, ఇటువంటి భావాలున్న వారందర్నిపై వాటి విషయమై ప్రశ్నించి ఆలోచింపజేయగలగాలి. విశ్వానికి సంబంధించిన మనతో సహా అన్ని విషయాలపై చర్చిస్తూ బైబిల్‌ను బట్టి జవాబులిస్తూ వారిని ఆశ్చర్యచకితులను గావించాలి. వాటిని బట్టి ఎదుటివారికి సువార్తను సులువుగా అందించగలం. అదెలాగో తెలిపేందుకే ఈ మా ప్రయాస. అందుకు సంబంధించిన అంశాలు ఒక్కొక్కటిగా ఇకపై ఇస్తాం. సృష్టిని, మనుష్యులను గూర్చి బైబిలు తెలిపిన విషయాలెన్నో...!**

**యేసుక్రీస్తు, మనుష్యులను గూర్చి తెలిపినది**

"నీ తలవెంట్రుకను నలుపుగా, తెలుపుగా గాని చేయలేవు" అన్నారు యేసు. ఆ మాట పలికి ఇప్పటికి సుమారు 2వేల సంవత్సరాలైంది . ఇప్పటికెన్నో రకాల ఆవిష్కరణలు,ఔషదాలు మనిషి కనిపెట్టినా వెంట్రుకలను శాశ్వతంగా నలుపు, తెలుపు రంగులోకి మార్చలేకున్నారు. యేసు మనల్ని నిర్మించారన్నదానికి ఇది నిదర్శనం. కాబట్టే మన వెంట్రుకల స్వభావాన్ని గురించి చెప్పగలిగారు. ఇలా ఇప్పటికి ఎవరూ ఎక్కడా చెప్పలేదన్నది నిజమా? కాదా? మీరే చెప్పాలి.. అని ప్రశ్నించండి.ఆలోచన రేకిత్తించండి.

క్రైస్తవనాడు మొదటిపేజీలోను, ఇచ్చటను ఇవ్వబడింది ఇతరులను నొప్పించక సువార్త చెప్పుట ఎలాగో క్రైస్తవులకు నేర్పుటయే

వైకెయార్

మీరు విన్న సంగతులే కావొచ్చు..

ఇప్పుడు మీకవి క్రొత్తగా అన్పిస్తాయి!?

## సర్వసత్యము సులువుగా...

మనలో అనేకులు లేఖనాన్ని గమనించక అతిక్రమిస్తూ దేవునికి 'వందనాలు' చెబుతుంటారు. ఇది ఘోరమైన లేఖనాతిక్రమణ. దేవునికి–'స్తోత్రము'. సహోదరులకు– 'వందనము'. బైబిలు దీన్ని స్పష్టీకరిస్తుంది. ఆలాగున చెబితేనే దేవునికిష్టం. ఆయన వ్రాయించినట్లుగానే మనం చదవాలి.. ఆచరణలో చూపాలి. దేవుని యెడల భయభక్తులు అంటే లేఖనాలను ఉన్నవి ఉన్నట్లుగానే గౌరవిస్తూ బోధించాలి. అదేమంత తప్పుకాదులే అన్న చులకన భావం బైబిలు యెడల ఉండరాదు. మోషే దేవుని మాట సరిగ్గా వినక పాటించలేదు. అందువల్ల ఆయన పోగొట్టుకున్నదేంటో మనకు తెలుసు. దేవుడు 'స్తోత్రార్హుడు', సహోదరులు 'వందనాలకు' పాత్రులు. ఎవరికివ్వాల్సిన గౌరవం వారికి ఆపాదించాలి. దేవునికి వందనాలు చెబుతూ సహోదరులతో దేవుని సమానునిగా చేయుట దేవుని కించపర్చుటే. ఆయన 'సర్వోత్తమత్వాన్ని' అగౌరవించినట్లేనన్నది అందరూ ఎరగాలి. దేవునికి 'వందనాలు' చెప్పేవారు తమ ధోరణి మార్చుకోవాలి.'స్తోత్రము' చెల్లించాలి. లేఖనం మారదు. అది స్థిరమైనది, ఘనమైనది. మార్పన్నది మనకే.


ఎలా చెప్పినా పర్వాలేదులే అనుకోకండి. దేవుడు చెప్పినట్లే అనుసరించాలి

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



※ గడియారాలంటే భయపడటాన్ని క్రోనోమెంటో ఫోబియా అంటారు.



※ పసిఫిక్ మహాసముద్రం నీటికన్నా అట్లాంటిక్ మహాసముద్రం ఉపరితలంలో ఉప్పుశాతం అధికం.

※ నెమలి తలపై ఉండే తురాయిని ఇంగ్లీష్‌లో క్రెస్ట్ అంటారు.



※ తోకచుక్కలో తోకభాగం ఎప్పుడూ సూర్యుడు ఉన్న దిక్కునే సూచిస్తుంటుంది.

※ ఒలింపిక్ నిబంధనల ప్రకారం బ్యాడ్మింటన్ ఆటలో వాడే షటిల్‌కాక్‌లో 16 ఈకలు ఉండాలి... అవీ బాతు ఈకలు.

※ ప్రపంచంలో మొట్టమొదటి రిజిస్టర్డ్ వెబ్‌సైట్ symbolics.com (మార్చి 15, 1985).



※ పాప్‌కార్న్ తయారుచేసేటప్పుడు చిటపటమని ఎగురుతుంటాయి కదా... పైన మూత పెట్టకపోతే అవి దాదాపు మూడడుగుల ఎత్తుకు ఎగురుతాయి.

※ నల్లపిల్లులన్నీ ఒకప్పుడు మనుషులేననీ మంత్రతంత్రాలతో ఇతరులకు హానిచేయబోయి అలా మారిపోయారనీ నమ్ముతారు యూరప్‌కు చెందిన సెల్ట్స్ తెగవారు.

※ సోవియట్ యూనియన్ నేత జోసెఫ్ స్టాలిన్ కుడిచేయికన్నా ఎడమచేయి కొంచెం చిన్నది.




※ ప్రపంచంలో మొట్టమొదటి ఐస్‌క్రీమ్ పార్లర్ న్యూయార్క్ సిటీలో ప్రారంభమైంది.

※ ప్రతి సంవత్సరం చంద్రుడు భూమినుంచి సుమారు ఒకటిన్నర అంగుళం దూరం జరుగుతున్నాడట.



※ నీలం రంగు పెయింట్ వేసిన జిమ్‌లో శిక్షణపొందే వెయిట్‌లిఫ్టర్లు ఇతరులతో పోలిస్తే ఎక్కువ బరువులు ఎత్తగలరని ఒక అధ్యయనం.

※ రొమేనియన్ భాషలో డ్రాకులా అంటే 'దెయ్యం కొడుకు' అని అర్థం.



※ భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని కనిపెట్టిన సర్ ఐజాక్ న్యూటన్ జీవితపర్యంతం బ్రహ్మచారిగానే ఉండిపోయాడు.


# The Mind of CHRIST



Tale bearing emits threefold poison. For it injures the teller, the hearer, and the person concerning whom the tale is told. Whether the report is true of false, we are by this precept of God's word forbidden to spread it. The reputation of the Lord's people is very precious in our sight and we should count it shame to help the devil to dishonor the church and the name of the Lord. Dome tongues need a bridle rather than a spur. Many glory in pulling down their brethren. Noah's son exposed him, earned a fearful curse. In these dark days need forbearance, tolerance and silence from our brethren. This should be our family rule. Speak evil of no man. The Holy Spirit however permits us it must be done by rebuking our brother face to face not by nailing behind his back. This course is manly, brotherly, Christ like and under God's blessing will be useful. Does the flesh shrink from it?

Bishop Rev. Dr. M.A. Paul

# జయశాలి కాదు భయశాలి : ఓఫీర్





ఈమధ్య ఓ క్రైస్తవ టివి ఛానళ్లో అగాపే సంస్థ అధిపతి అపొ.అద్దంకి రంజిత్ ఓఫీర్ మాట్లాడుతూ జయశాలి పి.డి.సుందర్రావ్ జయశాలి కాదు భయశాలి అన్నారు. ఆ అరగంట సమయమంతా బోధను మరచి తన బాధను వెళ్లగక్కారు. పిడి సుందర్రావ్, ఆయన శిష్యులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఆ మధ్య ఓ ముస్లిం బోధకునితో ఓడిపోయానని పిడి శిష్యులు చెప్పుకుంటున్నారన్నారు. తానెవరితోను ఓడిపోలేదన్నారు. ముస్లింలతో జరిగిన దాంట్లో ఎవరూ ఎవరితో ఓడిపోయినట్లు ప్రకటించే అవకాశం లేదన్నారు. దేవుని వాక్యం ఏది? అన్న అంశంపై ఒక్కొక్కరికి నిర్ణయించిన సమయాల్లో తమ వాదన విన్పించాలన్న ఒడంబడిక మాత్రమే ఉందన్నారు. మిగతా విషయాలు ప్రేక్షకుల విజ్ఞతకు విడిచి పెడుతూ ఈ వాదాలు సాగాయన్నారు. తన శిష్యులు వెళ్లి చాలెంజికి రమ్మంటే భయశాలి రారట. కానీ ఆయన శిష్యులు మాత్రం అరకులో సభ జరుగుతున్నప్పుడు తనను వాదానికి పిలిస్తే తాను వెళ్లాలట! ఇదేం న్యాయం? అని ఓఫీర్ ప్రశ్నించారు. మీరు మీ గురువు గారిని నాతో ముఖాముఖి చర్చకు తీసుకురండని ఓఫీర్ పిడి శిష్యులకు సవాల్ విసిరారు. వెయ్యేండ్ల పరిపాలన పై మాట్లాడేందుకు తాను సిద్ధమని ఓఫీర్ చెప్పారు. గతంలో హైద్రాబాద్‌లో తన దగ్గర ఎంతో నేర్చుకోవాలన్నది, తన ఎదురుగా నిలువలేక పారిపోయినది మరచారా అన్నారు. భయశాలి పిడి సుందర్రావ్ ఆ సంగతిని మరిచినట్లున్నారన్నారు. ప్రసంగమంతా ఇలానే సాగింది. ముందుముందు ఇంకెలా ఉంటుందో చూడాల్సిందే. దీనిపై జయశాలి పిడి సుందర్రావ్, ఆయన సంబంధీకులెలా స్పందిస్తారో?

## మాటమార్చిన ఓఫీర్

ఆ మధ్య ప్రతీ క్రైస్తవుడు హైందవ, ముస్లిం గ్రంథాలను తప్పక చదవాలన్నారు. ఓ టి.వి. ఛానెల్లో ఈమధ్యేమో మిమ్మల్ని చదవమనలేదని క్రైస్తవుల గుర్చి మాట్లాడారు. ఇలా మాటమార్చుట ఓఫీర్ లాంటి బోధకులకు తగదని కొపర్లు అభిప్రాయపడుతున్నారు.

## పాఠకులకో సదవకాశం... మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి.

వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం.

పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక.

తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.

# క్రీస్తు నామము



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చీపురుపల్లి

కొత్త నిబంధన చదువునపుడు అందు క్రీస్తునామము అనేక మారులు చెప్పబడియుండుట వలన మనం ఆశ్చర్యపడవచ్చు. పేరు ప్రాముఖ్యం కాదని, దానిలో యేమియు లేదని కొందరు వాదింతురు. కొన్ని నామముల యెడల యిది సత్యమే కావచ్చుగాని ప్రభువు నామమట్టిది కాదు. ఈ విషయంలో మనం క్రింది సంగతులను గమనించుదాం.

1.దేవుని ప్రజలొక క్రొత్త నామమును బట్టి పలువబడుదురని యెషయా 62:2లో మనం చూడగలం. క్రొత్త నిబంధనలో సంఘము క్రీస్తు నామము ధరించవలెనని (రోమా 16:16 & 1 కొరింథీ 12:13), వ్యక్తి గత సభ్యులు క్రైస్తవులుగ పిలువబడవలెననియు (అపొ.కా. 11:26) కనుగొనగలం.

2. కుటుంబ నామం : ఎఫెసీ 3:14-19లో పౌలు యిట్లు పలికెను - " ఈ హేతువు చేత పరలోకము నందును, భూమి మీదను ఉన్న ప్రతికుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్లూని... ప్రార్థించుచున్నాను."

3. సంఘం క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెయని చెప్పబడినది. పెండ్లి కుమార్తె ఆయనపేరును ధరించును (ప్రకటన 21:9, 22:17). క్రీస్తుకు ఒకే ఒక్క పెండ్లి కుమార్తె యున్నది. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఆయన నామమును ధరించిన దాని కొరకు వచ్చును (ఎఫెసీ 5:27)

4. ఆయన నామం ప్రతినామమునకు పై నామం. "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువనని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:9-11)

5.క్రీస్తునామంలో నమ్మకముంచవలె. "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 5:13).

6.క్రీస్తు నామమును ఒప్పుకొనవలె. "ప్రభువు నామమును ఒప్పుకొనుప్రతివాడు దుర్నీతినుండి తొలగిపోవలెను" (2తిమోతి 2:19)

7. మారుమనస్సు పొంది క్రీస్తునామమున బాప్తిస్మము పొందవలె. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు" (అపొ.కా. 2:38)

8. ప్రభువు నామమున ఆరాధనకు కూడుకొనవలె. "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" క్రీస్తు చెప్పెను. (మత్తయి 18:20).

9.సమస్తమును ఆయన నామమున చేయవలె. "మరియు మాటచేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి (కొలస్స 3:17)

10. నీతిమంతులు ఆయన నామమును బట్టి హింసింపబడుదురు. "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. అంతము వరకును సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10:22).

11. క్రీస్తు నామమున ప్రార్థన చేయవలె. " మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు యహిమ పరచుటకై దానిని చేయును" (యోహాను 14:13).

12.క్రీస్తు నామంను దూషించరాదు. "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?" (యాకోబు 2:7).

13. పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును. "చిన్నపిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను (1 యోహాను 2:1).

14. ఆయన నామమున కృషిచేయవలె. " నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును" (ప్రకటన 2:3)

15. క్రీస్తు నామం ద్వారా నిత్యజీవం కలుగును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహాను 20:13).

కావున క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో గ్రహించగలము. ఇది నిజము గనుక మనము వ్యక్తిగతంగాను సంఘపరంగాను క్రీస్తు నామమును ధరించుట అలత్యవసరము. క్రీస్తు సంఘసభ్యులనగా క్రైస్తవులనియే తెలియును గదా!

## బుద్ధిజ్ఞానం లేని దౌర్భాగ్యపు బోధకులే..నాశన పాత్రులు!

వీరిని వీరి కుటుంబస్థులను ఎవరైనా 'ఎంతో' గౌరవించి మాట్లాడాలి. అధిక మర్యాదా ఇవ్వాలి. అదే వీరైతే సాక్ష్యాత్తూ యేసుక్రీస్తును గురించే వాడు, వీడు అని ఏకవచన ప్రయోగంతో బహు చులకనగా మాట్లాడతారు. బోధనూ అలాగే చేస్తారు. అదెలాగంటే.. ప్రభువు చెప్పాడు, చూసాడు, చేసాడు, వచ్చాడు, వెళ్లాడు. తమని సమాజంలో ఓ ఉన్నతస్థానంలో నిలబెట్టి పోషిస్తున్న యేసుక్రీస్తుని గూర్చి ఇలాగేనా బోధకులు మాట్లాడేది.. బోధించేది? ఇది చాలా బాధాకరం. అట్టివారు తమని, తమవారిని ఎవరైనా అలా పిలిచినా, వారిని గురించి వాడు, వీడు అని సంబోధించినా వీరు సహించగలరా? జవాబు చెప్పాలి! చచ్చిపోయి తిరిగి లేస్తారో, లేవరో తెలియని తమకన్నా, తమ కుటుంబస్థుల కన్నా యేసే తక్కువ వారా? అట్టి వారికి బుద్ధి, జ్ఞానం కొంచెమైనా ఉందంటారా? ఏ మాత్రం ఇంగిత జ్ఞానం ఉన్న వారైనా ప్రభువైన యేసుక్రీస్తుని గురించి అలా వాడు, వీడు అని మాట్లాడుతూ బోధించలేరు. నాడు ప్రభువును సిలువ కప్పగించిన వారు ఆయన గూర్చి అలా అమర్యాదగా వాడు, వీడు అని మాట్లాడారని సువార్తలో చదువగలం. వారు నాశనపాత్రులు. వీరూ అట్టి కోవకే చెందినవారై తుదకు నశించి పోవుట ఖాయం. అలాంటి వారెందర్నో ఇప్పటికే చూచాం! మరెందర్ని చూడబోతున్నామో?! అట్టివారు ఇకపైనైనా మారాలి. దేవుని గౌరవిస్తూ బోధించాలి. దేవుని కృపకు పాత్రులవాలి. తద్వారా బలమైన సేవ చెయ్యాలి. ఈ మధ్య కొందరు యేసుని గూర్చి 'వారు' అని గౌరవిస్తూ బోధించుట వింటుంటే మనస్సు ఉప్పొంగిపోతుంది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము'.

స్వస్థతలు స్వస్థతలు స్వస్థతలు స్వస్థతలు

## కొబ్బరి నూనెతో బురిడీ?!

స్వస్థతలు స్వస్థతలు స్వస్థతలు

ఈ మధ్య బోధకులెందరో నూనె,రుమాళ్ల వ్యాపారం మొదలెట్టారు. అమాయక విశ్వాసులను బురిడీకొట్టిస్తున్నారు. విశ్వాసులు మోసపోతున్నారు. రోగం ఏదైనా దానికి ఒకే మందు. అది 'కొబ్బరి నూనె' అంటూ అమ్ముకుంటున్నారు. దానికో అందమైన పేరు 'ప్రార్థనా తైలం'ట! ఇదంతా విశ్వాసులను భ్రష్టత్వంలోకి నడపడమేనంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. కొబ్బరినూనెను అమ్ముకుంటున్న వారి వివరాలను వీలున్నంతమట్టుకు ఇస్తూ... కొబ్బరి నూనె అమ్ముటను బైబిలు సమర్థిస్తుందా లేదాయని బైబిల్లో పట్టున్నవారి వాదనా తదుపరి పేపర్లలో ప్రచురిస్తాం. 'సత్యమేంటో' క్రైస్తవనాడు పాఠకులందరూ ఎరగాలన్నదే మా ఆకాంక్ష. మీరెరిగిన సత్యాన్ని నిర్ద్వందంగా అనేకులకు తెలపాలనీ కోరుతున్నాం.

## సంస్థ ఆస్తులు అమ్ముకున్న పాస్టరు?

అనకాపల్లి, యలమంచిలి పరిసర ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న పాస్టరు గారా డేవిడ్ అక్రమంగా సిఐఎం సంస్థకు చెందిన స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషను చేసి అమ్ముకున్నారని తెలిసింది. ఆ పాస్టరుపై అనకాపల్లి పోలీస్‌స్టేషన్లో సిఐఎం డైరెక్టర్ ఎం.ఎస్.విలియమ్స్ కంప్లైంట్ చేశారనీ దానిపై సదరు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందనీ తెలిసింది. ఆ విషయమై సంప్రదిస్తే ఆ కాపరి జవాబిలా ఉంది.. తర్వాత నేను ప్రెస్ కాన్ఫరెన్సు పెడతాను. అప్పుడు మీరు రండన్నారు. నిజానిజాలు ఎవరికీ వెరువక నిర్భయంగా ప్రకటించుటలో క్రైస్తవనాడు ఎప్పుడూ ముందుంటుంది. ఆయా వివరాలు తదుపరి సంచికల్లో తప్పక ఇస్తాం. దేవుని సేవకు ఇవ్వబడిన, కొనబడిన ఆస్తులను అక్రమంగా అమ్ముకొన్నవారెవరూ బాగుపడిన దాఖలాలు లేవని క్రైస్తవులెందరో ఈ విషయంలోనూ తమ స్పందనను తెలిపారు.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు నమ్మలేని నిజాలు

ఇది 2000 సంవత్సరాల క్రితం బైబిలు గ్రంథంలోని క్రొత్త నిబంధన అనే రెండవ భాగంలో ఉటంకించబడిన ఉదంతం. ఒక బాలుడు ఒక కన్యకు దైవాత్మ శక్తితో పురుష సంపర్కం లేకుండా పుట్టాడు. జనానికి ఇది మింగుడు పడే లోపల బాలుడు ముప్పయ్యేళ్ళ యువకుడయ్యాడు. దేవుడిని గురించిన రహస్యాలను, లోతైన వైదాంతిక సిద్ధాంతాలను, అటు పామర జనానికి, ఇటు మేధావి వర్గానికి వివరించడం మొదలు పెట్టాడు. వాళ్ళకి సాయం చెయ్యమని ప్రభోధించాడు. దేవుడికీ, తనకీ, ఆత్మకూ బేధం లేదన్నాడు.

తండోపతండాలుగా జనం అతడిని వెంబడించారు. నాటి పాలకులకు భయం కలిగింది. "వీడు గాని పాలకుడు కాబోడు గదా" అని గడగడలాడారు. "నాది ఈ లోక రాజ్యం కాదు, పరలోక రాజ్యం" అని చెప్పినా వినలేదు. సిలువపై చంపేశారు. ఆయన మళ్ళీ బ్రతికాడు. మనుష్యులందరూ చూస్తూ ఉండగా మేఘాలపై ఆసీనుడై ఆకాశంలోకి అంతర్థానమయ్యాడు.

ఇప్పుడెక్కడున్నాడు? ఏది చేసుస్తున్నాడు. పుట్టడం, చావడం, లేపడం నిజాలేనా? అనుమానాలు తీరాలంటే మాకు వ్రాయండి. క్రొత్త నిబంధన ఉచితంగా పంపిస్తాం. చదవండి. తమాషాకి ప్రవాసి తెప్పించుకుంటే నష్టపోయేది మీరే.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు

పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

లోకోక్తి : ప్రతిరోజు మనకొక అవకాశమే

- రాబర్ట్ బాల్ట్, కాలమిస్ట్ (యుఎస్ఎ)

## దేవున్నే ఎరగలేనంత బిజీ జీవితమా?

❑ జీవితం బిజీ బిజీయా?


❑ ఎవరేం చెప్పినా నమ్మేయడమేనా?


❑ అది నిజమా కాదాయని బైబిల్లో చూచే సమయమే లేదా?

❑ అయితే చెడిపోతావ్ జాగ్రత్త!

ఎవరైనా చెప్పింది గుడ్డిగా నమ్మేయడమే గాని అది సత్యమా కాదాయని బైబిల్లో వెదికేందుకు అనేకులకు సమయమే ఉండదు. ఎవరైనా ఏదైనా ఇస్తానన్నారంటే చాలు! దాన్ని తెచ్చుకొనేందుకు ఎంత సమయమైనా ఉంటుంది. అట్టి కోవకు చెందిన వారందరూ దేవునిలో భ్రష్టులే సుమా! మారుమనస్సు వారికే అవసరం. అది గుర్తించి ఇకనైనా మారాలి. తమ జీవితంలో అట్టి మార్పుకు చోటివ్వకుంటే తుదకు నాశనమగుట ఖాయం. మార్పు చెందితే ఆశీర్వాదాలన్నవి దేవుని వల్ల వాటంతటవే వస్తాయి. ఎవరేం చెప్పినా గ్రుడ్డిగా అవే దేవుని ఉద్దేశ్యాలని నమ్మితే చెడిపోతారు, జాగ్రత్త పడండి. బైబిల్లో చదివి గ్రహించండి.

ఇద్దరు, ముగ్గుర్ని వాటిపై వివరణలు అడగండి. వాటిలో లేఖనానుకూలంగా ఉన్నవాటిని తీసుకోండి. అట్టి ఆసక్తి, మనస్సు మీకుంటే సర్వసత్యమేంటో తెలుసుకొనేందుకు దేవుడే సహకరిస్తారు.



ముందు జరిగినదే ఇప్పుడును జరుగును ; జరుగబోవునది పూర్వమందు జరిగినదే ;
జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును - బైబిల్

విశాఖ విశ్వాసులు సభల్లో దేవుని దర్శించింది మునుపటి దినాల్లోనే!
మరలా ఇప్పుడు అదే జరగబోతోంది!

విశాఖలో కడవరి వర్షం

# 2012 జనవరి

## 12, 13, 14, 15 తేదీల్లో...

# విమోచన మహోత్సవాలు

ప్రముఖ క్రైస్తవనాయకులు

బిషప్. రెవ.డా. **ఎం.ఎ.పాల్** గారు మరియు

క్రైస్ట్ చర్చ్ బ్రాంచీల విశ్వాసుల ఆధ్వర్యంలో

విశాఖ సెంట్రల్ కమిటీ నాయకుల సహకారంతో



నిర్వహిస్తున్న ఈ సభలు మీ ఆత్మీయ జీవితానికి 'క్షేమాభివృద్ధి'ని కలుగజేయాలని మా ప్రార్థన

**రండి! మీ బంధుమిత్రులను తీసుకురండి!!**

**దేవుని కార్యాలను ప్రత్యక్షపరచండి!!!**

అందరికీ ఆశీర్వాదకరంగా ఉండేట్లు ఇప్పటినుండే మీ ప్రార్థనా సహకారాలందించండి!

గమనిక : స్థలము, ప్రసంగీకుల సంపూర్ణ వివరాలు వచ్చే సంచికల్లో...

Y.L. Ravi Raju 9393121588

CHRISTAVANAADU



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*